# 3

# పత్రికలు

*ప్రారంభమునకు: సువార్తలు యేసు ఎవరు, ఆయన ఎందుకు వచ్చారన్న విషయాన్ని చెప్తుండగా, అపొస్తలుల కార్యముల గ్రంథం ఆయన సంఘ చరిత్రను తెలియజేస్తుంది. పత్రికలు క్రైస్తవ సందేశాన్ని వివరంగా చెప్తున్నాయి. క్రైస్తవులు ఎలా ఉండాలి ... ఏం చేయాలి?*

## పరిచయం

### నిర్వచనం మరియు విభజన

"పత్రిక" ''epistle''అంటే లేఖ. క్రొత్త నిబంధనలోని ఇరవై ఒక్క పత్రికలు రెండు భాగాలుగా కనబడుతున్నాయి. అందులోని పదమూడు పౌలుచేత వ్రాయబడ్డాయి: రోమీయులకు, 1 మరియు 2 కొరింథీయులకు, గలతీయులకు, ఎఫెసీయులకు, ఫిలిప్పీయులకు, కొలస్సీయులకు, 1 మరియు 2 థెస్సలొనీకయులకు, 1 మరియు 2 తిమోతి, తీతు మరియు ఫిలేమోను పత్రికలు. వీటిని పౌలు పత్రికలు అని పిలుస్తారు. ఎనిమిది పుస్తకాలు (హెబ్రీ పత్రిక రచయిత ఎవరో తెలియదు కాబట్టి, కలిసి) ఇతరులచేత వ్రాయబడ్డాయి.

తరువాత ఏడు పత్రికలు యాకోబు; 1 మరియు 2 పేతురు; 1, 2, మరియు 3 యోహాను; మరియు యూదా పత్రికలను – "సాధారణ పత్రికలు" లేదా కొన్నిసార్లు "కెథలిక్ పత్రికలు" అని పిలుస్తారు. (ఇక్కడ "కెథలిక్" అంటే "సాధారణ" లేదా "సార్వత్రిక" అని అర్థం.) ఈ పత్రికలను "సాధారణ పత్రికలు" అని పిలుస్తారు. ఎందుకంటే, ఇది సార్వత్రిక సంఘానికి, సహోదరులకందరికిని వ్రాయబడ్డాయి. అయితే ఈ పత్రికలలో కొన్ని వివిధ స్థలాలలోని క్రైస్తవులనుద్దేశించి వ్రాయబడ్డాయి. కాబట్టి ఈ పేర్లు అంత సముచితము అనిపించదు.

D. Edmond Hiebert పౌలు పత్రికలను యిలా విభజించాడు:

1. అంత్యకాల సంబంధమైనవి (Eschatological) (చివరికాల సంగతులు) – 1 మరియు 2 థెస్సలొనీకయుల పత్రికలు.
2. రక్షణ సంబంధమైనవి (Soteriological) (రక్షణను గురించిన సంగతులు) – రోమా పత్రిక, 1 మరియు 2 కొరింథీయుల పత్రికలు, గలతీ పత్రిక.
3. క్రీస్తు సంబంధమైనవి (Christological) (చెర పత్రికలు) – ఎఫెసీ పత్రిక, ఫిలిప్పీ పత్రిక, కొలస్సీ పత్రిక, ఫిలేమోను పత్రిక.
4. సంఘ సంబంధమైనవి (Ecclesiological) (సంఘమును గూర్చిన సంగతులు) – 1 మరియు 2 తిమోతి, తీతు పత్రిక.[1]

కొన్నిసార్లు, హెబ్రీ పత్రికను పౌలు పత్రికల సరసన చేరుస్తారు. కానీ అనేకమంది ఇది

పౌలు చేతనే వ్రాయబడిందా అనే సందేహం వెలబుచ్చుతారు. కొన్నిసార్లు దీన్ని సాధారణ పత్రికల విభాగంలో చేరుస్తారు. అయినా ఇది అక్కడా అమరినట్లుండదు.

**లక్షణాలు**

పత్రికలు విభిన్నంగా ఉంటాయి. ఉదాహరణకు, రోమా పత్రిక మరియు ఫిలేమోను పత్రిక ఒకదానికొకటి విభిన్నంగా ఉంటాయి. అయినా, ఈ పత్రికల గుంపును, విభజన గురించి ఎన్నో వ్యాఖ్యాలు కనబడతాయి.

క్రొత్త నిబంధన పత్రికలను ఆధునిక ఉత్తరాలతో పోల్చవచ్చు. ఇవి మామూలు పత్రికల్లోనే ఎవరికి వ్రాయబడ్డాయి, ఎవరు వ్రాశారు అన్న వివరాలు, వారిద్దరి వ్యక్తిగత సమాచారం అందులో ఉంటుంది. అలాగే అవి మనం వ్రాసే సాధారణ ఉత్తరాలకు కొన్ని విషయాల్లో భిన్నంగా ఉంటాయి. (1) ఈ పత్రికలు పంచుటకు ఉద్దేశించబడినవి. అవి విరివిగా పంచబడ్డాయి. (2) అవి ముఖ్య అంశాలను, నిర్దిష్ట ఉద్దేశాలతో చర్చిస్తున్నాయి. (3) ఇవి ఎంతో శ్రద్ధతో వ్రాయబడ్డాయి. ఇందులో క్రమబద్ధ విధానం కనబడుతుంది.

క్రొత్త నిబంధన పత్రికలు అనేక విధాల్లో ప్రాచీన కాలంనాటి ఇతర పత్రికల్లోనే ఉంటాయి:

1. ప్రాచీన కాలంలో పత్రికలను ఒకరు తమ పరిచారకుడు లేదా లేఖకునికి చెప్పేవారు. వారు ఆ సందేశాన్ని వ్రాసేవారు. ఇదే విషయం పౌలు పత్రికలలో కనబడుతుంది. (చూడండి రోమీయులకు 16:22.)

2. ఒక పత్రికను లేఖకుని చేత వ్రాయించిన తరవాత, దాన్ని చెప్పిన వ్యక్తిచేత దాన్ని ఆమోదించుటకు సంతకం పెట్టేవారు. పౌలు ఈ విధానాన్ని ఆచరించాడు. (చూడండి గలతీయులకు 6:11; 2 థెస్సలొనీకయులకు 3:17.)

3. పత్రికలు వ్రాయబడిన తరువాత, వాటిని అందజేయుటకు ఒకరికి ఇచ్చి పంపేవారు. (చూడండి ఫిలిప్పీయులకు 2:25, 29; ఎఫెసీయులకు 6:21, 22; కొలస్సీయులకు 4:7–9.)

4. ఇప్పటి పత్రికలవలెనే ప్రాచీన పత్రికలు కూడ ఉండేవి. ఇటువంటి విధానాన్ని పౌలు అనుసరించాడు.[2]

*ప్రారంభంలో ఈ విషయాలుండేవి:*

- పత్రిక పంపువాని పేరు (పత్రిక ప్రారంభంలో పౌలు సాధారణంగా తన పేరును ఇచ్చేవాడు; చూడండి 1 కొరింథీయులకు 1:1; 2 కొరింథీయులకు 1:1; ఫిలిప్పీయులకు 1:1),
- పత్రికను స్వీకరించువారి పేర్లు.
- వందనములు (గ్రీకులు "శుభమును" తెల్పుటకు *charein* అను పదాన్ని వాడగా పౌలు *charis* [కృప] అను పదాన్ని వాడాడు).

*ప్రార్థన.* ఇది పొందుకొనువారి యోగక్షేమాల నిమిత్తం ఉంటుంది. పౌలు దీనిని తన పాఠకుల ఆత్మీయ క్షేమంకోసం చేసేవాడు.

*సందేశం*

*ముగింపు వందన "సెలవు" మరియు కొన్నిసార్లు తేదీ.* కొన్నిసార్లు ముగింపుకంటే ముందు "శుభములు" ప్రార్థన ఉంటాయి. పౌలు వందన సెలవు లేదా తేదీలనుపయోగించలేదు కానీ, వందనములు, ప్రార్థనతో ముగించేవాడు. పౌలు పత్రికలలో దేవుని కృప మీకు తోడైయుండును గాక అన్నది సహజంగా కనబడుతుంది.

## స్వభావం: "సందర్భానుసార" పత్రాలు

పత్రికలను గురించి క్రొత్త నిబంధన పండితులు చెప్తూ అవన్నీ "సందర్భానుసార" "పత్రాలు" అని చెప్తారు. అంటే, అవన్నీ కూడ ఒక నిర్దిష్ట "సందర్భాననుసరించి," ఒక సమస్యను పరిష్కరించుటకు, ఒక అవసరత విషయంలో వ్రాసినవి, కాబట్టి వాటిని అర్థం చేసుకోవాలంటే, మనం పత్రిక వ్రాయబడిన సందర్భాన్ని అర్థం చేసుకోవాలి.

## గ్రంథకర్త, కాలం, ఉద్దేశం, సందేశం

ప్రతి పత్రిక యొక్క క్లుప్త వివరణ ఇక్కడ ఇయ్యబడింది:[3]

*రోమా పత్రిక* – పౌలు తన మూడవ సువార్త యాత్ర అంతములో (c. క్రీ.శ. 56/57) కొరింథీనుండి రోములోని సంఘమునకు పత్రికను వ్రాశాడు. ప్రజలు రక్షింపబడుటకు మోషే ధర్మశాస్త్రం గాక విశ్వాసం కావాలన్న సువార్తను గురించి ఇది చెప్తుంది. రోమా అన్యులకు, యూదా క్రైస్తవులకు మధ్య ఉన్న మనుష్యులను పరిష్కరిస్తూ పౌలు ఈ పత్రికను వ్రాశాడు.

*1, 2 కొరింథీ పత్రికలు* – కొరింథీలోనున్న సంఘానికి స్వల్ప వ్యవధిలో రెండు పత్రికలను పౌలు వ్రాసి పంపించాడు. ఇవి మూడువ సువార్త ప్రయాణంలో రోమా పత్రిక వ్రాయుటకు కొద్ది కాలం ముందు (c. క్రీ.శ. 56) వ్రాయబడ్డాయి. కొరింథీ సంఘంలోనున్న సమస్యలను పరిష్కరించుటకు ఎఫెసీనుండి మొదటి పత్రిక వ్రాయబడింది. కొరింథీ సంఘంలోనున్న పౌలు వ్యతిరేకులకు తన అపొస్తలత్వమును గురించి సమాధానం ఇస్తూ మాసిదోనియనుండి రెండవ పత్రికను వ్రాశాడు.

*గలతీ పత్రిక* – పౌలు తన మొదటి సువార్త ప్రయాణంలో స్థాపించిన దక్షిణ గలతీ ప్రాంతపు సంఘాలకు వ్రాసిన పత్రిక ఇది (c. క్రీ.శ. 48/49). అన్యులు క్రైస్తవులు కావాలంటే మొదట సున్నతి పొంది యూదులయిన తరువాత క్రైస్తవులు కావాలన్న బోధనను ఖండిస్తూ వ్రాయబడిన పత్రిక ఇది.

*ఎఫెసీ పత్రిక* – పౌలు రోమా చెరలోనుండగా (క్రీ.శ. 60–62) ఎఫెసు సంఘానికి వ్రాసిన పత్రిక ఇది. క్రీస్తు ద్వారా సంఘంలో యూదులను, అన్యులను అందరినీ రక్షించుటకు దేవుడు ఆదిలోనే ప్రణాళిక చేశాడని ఈ పత్రిక చెప్తుంది. రక్షణతోపాటు కొన్ని బాధ్యతలు వస్తాయని ఇది చెప్తుంది.

*ఫిలిప్పీ పత్రిక* – పౌలు రోమా చెరలోనుండగా (c. క్రీ.శ. 60–62) మాసిదోనియాలోని ఫిలిప్పీ సంఘానికి వ్రాసిన ప్రతిక ఇది. సంఘస్తుల సహాయాన్ని బట్టి వారిని ప్రోత్సహిస్తూ వారు ఇంకనూ విశ్వాసంలో వృద్ధిపొందాలని విశ్వాసంలో ఏకమనస్సు కలిగియుండాలని వ్రాశాడు.

*కొలస్సీ పత్రిక* – చిన్నాసియాలోని కొలస్సీ సంఘానికి చెరలోనున్న పౌలు వ్రాసిన

(c. క్రీ.శ. 60–62) పత్రిక ఇది. కొలస్సీ సంఘంలోని యూదులు, అన్యులు కలిసి సృజించిన "కొలస్సీ అబద్ధ బోధను" ఖండిస్తూ క్రీస్తు ప్రధానత్వము గురించి పౌలు వ్రాశాడు. దీన్ని అప్పటికే కొంతమంది నమ్మారు. చాలా విషయాల్లో కొలస్సీయులు, ఎఫెసీయులు సారూప్యంగా ఉంటారు.

*1, 2 థెస్సలొనీకయుల పత్రికలు* – తన రెండవ సువార్త ప్రయాణంలో (c. క్రీ.శ. 50) కొరింథీనుండి థెస్సలొనీక సంఘానికి పౌలు వ్రాసిన పత్రిక ఇది. సంఘ విశ్వాస్యతను బట్టి వారిని ప్రోత్సహిస్తూ క్రీస్తు రెండవ రాకడ గురించి కొన్ని ప్రశ్నలకు సమాధానాలను ఇస్తున్నాడు. క్రీస్తు "రాత్రివేళ దొంగవలె వస్తాడని" మొదటి పత్రిక చెప్తుండగా, "పాప పురుషుడు" బయటపడిన తరువాత ఇది జరుగునని రెండవ పత్రిక చెప్తుంది.

*1, 2 తిమోతి* – తనతోడి జతపనివాడైన తిమోతికి పౌలు వ్రాసిన పత్రికలు ఇవి. పౌలు మొదటిసారి బంధింపబడినప్పుడు మాసిదోనియ నుండి మొదటి పత్రిక (c. క్రీ.శ. 63లో) వ్రాయబడింది. పౌలు మరణమునకు ముందు రోమా చెరనుండి రెండవ పత్రిక వ్రాయబడింది (c. క్రీ.శ. 66). ఇవి రెండూ సంఘ పనిని గురించి సువార్తికుని పనిని గురించి వ్రాయబడ్డాయి.

*తీతు పత్రిక* – పౌలు మొదటి చెర తరువాత కొరింథీ నుండి (c. క్రీ.శ. 63లో) ఈ పత్రికను వ్రాశాడు. తన జతపనివాడైన తీతుకు ఈ పత్రికను వ్రాస్తున్నప్పటికీ అతడు క్రేతులో పరిచర్యలోనున్నాడు. పౌలు అప్పగించిన పనిని చేయునట్టు తీతుకు సహాయం అందించుటకు వ్రాయబడింది.

*ఫిలేమోను పత్రిక* – కొలస్సీ ప్రాంతంలోనున్న ఫిలేమోనుకు, అతని ఇంటిలోనున్న సంఘానికి రోమా చెరనుండి పౌలు (c. క్రీ.శ. 60–62లో) వ్రాసిన పత్రిక ఇది. బానిసగానుండి క్రైస్తవుడైన ఒనేసిమును తిరిగి తీసుకోమని పౌలు ఫిలేమోనును కోరుతున్నాడు. అతనిని బానిసగా గాక, సహోదరునిగా చేర్చుకోమని అతడు అడుగుతున్నాడు. కొలస్సీ పత్రికతో పాటే ఇది వ్రాయబడి పంపించబడియుంటుంది.

*హెబ్రీ పత్రిక* – విశ్వాసహీన ప్రమాదంలోనున్న యూదా ఆచారాలను పాటించే క్రైస్తవులకు లేదా "హెబ్రీ" క్రైస్తవులను ఉద్దేశించి వ్రాయబడిన పత్రిక ఇది. వారు విశ్వాసంలో స్థిరులైయుండాలని రచయిత (పౌలు వ్రాశాడన్న విషయమై కొంత సందేహం ఉన్నా, గ్రంథకర్త పౌలు కావచ్చును/కాకపోవచ్చు) ప్రోత్సహిస్తున్నాడు. క్రీస్తు, ఆయన క్రొత్త నిబంధన, ధర్మశాస్త్రం, పాత నిబంధనకంటే శ్రేష్ఠమైనది అని ఇందులో చెప్పబడింది.

*యాకోబు పత్రిక* – యేసు సోదరుడైన యాకోబు చేత వ్రాయబడింది ఇది. అతడు యెరూషలేము సంఘ నాయకుడు. రోమా సామ్రాజ్యంలోకి (c. క్రీ.శ. 49) క్రైస్తవులనుద్దేశించి వారి విశ్వాసం క్రియగానుండాలని ప్రోత్సహిస్తూ వ్రాయబడిన పత్రిక ఇది.

*1 మరియు 2 పేతురు* – రోము నుండి అపొస్తలుడైన పేతురుచేత ఇది వ్రాయబడింది. మొదటి పత్రిక క్రీ.శ. 63లో వ్రాయబడగా, రెండవ పత్రిక క్రీ.శ. 64–68లో వ్రాయబడింది. చిన్నాసియాలోని క్రైస్తవులకు ఇది వ్రాయబడింది. హింసలోను (1 పేతురు పత్రికలో చర్చించబడింది) మరియు అబద్ధ బోధలోనూ (2 పేతురు పత్రికలో వారిని గూర్చి ప్రస్తావించబడింది) ఉన్నప్పటికి వారు స్థిర విశ్వాసులై యుండాలని ఇది వ్రాయబడింది.

*1, 2, 3 యోహాను* – ఎఫెసునుండి అపొస్తలుడైన యోహాను చేత (c. క్రీ.శ. 85–

95 మధ్యకాలంలో) వ్రాయబడింది. మొదటి పత్రిక జ్ఞానతత్వ వాదమును ఖండిస్తూ క్రైస్తవులకు, సంఘములకు వ్రాయబడింది. యేసు శరీరధారియై వచ్చాడని, క్రైస్తవులు పాపంలోనే ఉంటూ దేవున్ని సంతోషపర్చలేదని ఇది తెలియజేస్తుంది. 2 మరియు 3 పత్రికలు చిన్న వ్యక్తిగత పత్రికలు. రెండవ పత్రిక "ఏర్పరచబడిన అమ్మగారికి, ఆమె పిల్లలకు" వ్రాయబడింది (1 వచనం). యేసు క్రీస్తు శరీరధారియై వచ్చాడని గ్రహించలేని వారిని ఖండిస్తూ, ఇతర అబద్ధ బోధనలను ఖండిస్తూ ఇది వ్రాయబడింది. మూడవ పత్రిక గాయుకు వ్రాయబడింది (1 వచనం), క్రైస్తవ సువార్తికులకు, విశ్వాసులకు ఆతిథ్యమియ్యవలెనని అతనిని ప్రోత్సహిస్తూ ఇది వ్రాయబడింది.

*యూదా పత్రిక* – యేసు సోదరుడైన యూదాచే ఇది వ్రాయబడింది (c. క్రీ.శ. 60 లేదా 70). అబద్ధ బోధకులను ఖండిస్తూ (2వ పేతురువలె) వారు "అప్పగింపబడిన బోధ నిమిత్తము పోరాడవలెనని" వేడుకొంటూ (3 వచనం) ఇది వ్రాయబడింది.

## పత్రికలను వ్యాఖ్యానించడం

క్రొత్త నిబంధనలోని ఈ సుదీర్ఘ విభాగాన్ని ఎలా వ్యాఖ్యానిస్తాము?

### నాలుగు సూచనలు

ఈ వ్యాఖ్యానమునకు నాలుగు సూచనలను చూడవచ్చు.

*సూచన 1: పత్రికలలోని అనేక విషయాలు ఈనాటి క్రైస్తవులకు అన్వయించబడతాయి.* ఎందుకు? ఇందుకు వ్రాయబడిన సూచనలు క్రైస్తవులకు మరియు సంఘాలకు ఇయ్యబడ్డాయి. మనం క్రైస్తవులం, మనమే సంఘాలము కాబట్టి ఇవి మనకు వర్తిస్తాయి. అనేక విషయాల్లో ఆదిమ క్రైస్తవులు ఎదుర్కొను పరిస్థితినే మనము ఎదుర్కొంటున్నాము. కాబట్టి పత్రికల్లోని అధిక విషయాలకు వివరణ అవసరం లేదు గాని, అన్వయింపు అవసరం, అయితే పత్రికల్లోని ప్రతి విషయానికి ఇది వర్తించదు. మొదటి పాఠకులకు ప్రత్యక్షంగా అన్వయించబడిన రీతిగా ఇవి మనకు ప్రత్యక్షంగా అన్వయించబడవు.

*సూచన 2: పత్రికలన్నియు దైవావేశితములు మరియు దైవ ప్రేరిత జనులనుండి వచ్చినవి.* ఈ పత్రికలలో మనం దైవావేశితం గురించి చూడడం లేదు. ప్రస్తుతం మనకున్న క్రొత్త నిబంధనను ప్రామాణికతగా మనం అనుసరిస్తున్నాం. అలాగే పత్రికలు దైవావేశితములని మనం నమ్ముతాము.

*సూచన 3: పత్రికలు ఒకదానితోనొకటి విభేదించవు. పత్రికలు దైవావేశితములైతే ఇది సత్యం.* కాబట్టి మనం వీటిని ధ్యానిస్తున్నప్పుడు, వీటిని వాటి సందర్భంలో చూసినట్లే, వాటిని బైబిలు స్థూల సందర్భంలో చూడాలి (ప్రత్యేకించి క్రొత్త నిబంధన) – దీన్నిబట్టి యాకోబు లేదా పౌలు లేదా పేతురులు భిన్నమైన బోధను అందించారని చెప్పలేము.

*సూచన 4: ప్రతికలు సందర్భానుసారమైనవి. అనగా అవి ఒక ప్రత్యేక సందర్భాన్ని అనుసరించి, ఒక అవసరత నేపథ్యంలో వ్రాయబడినా, సంఘం విషయంలో దేవుని విధానాన్ని చూడడంలో అవి ఎంతో ఉపయుక్తమైనవి.* దేవుని అమూల్య విధానాన్ని అనుసరించి, దైవావేశిత రచయితలు సంఘం చేస్తున్నది మంచా, చెడా, ఏది మంచి, ఏది చెడు అన్నవాటిపై సూచనలు చేశారు. పత్రికలను చదవడం ద్వారా ఆ విధానాన్ని తెలుసుకోవచ్చు.

**వివరణ (Exegesis) వాక్యభాగం ఏ అర్థాన్నిస్తుందో చూడడం**

వ్యాఖ్యానంలో మొదటి పని, వాక్యభాగం మొదటి పాఠకులకు ఏ అర్థానిచ్చిందో చూడడం. ఇందుకు రెండు సూచనలున్నాయి.

*మొదటిది, రచయిత వ్రాస్తున్న సందర్భాన్ని అర్థంచేసుకోవాలి.* పత్రికలన్నియు నిర్దిష్ట పరిస్థితుల్లో వ్రాయబడ్డాయి. సందర్భానుసార లేఖనాలుగా అవి నిర్దిష్ట సమస్యల మీద దృష్టియుంచాయి. ఒక పత్రికను అర్థం చేసుకోవాలంటే, ఈ పత్రిక వ్రాయబడుటకు దారితీసిన పరిస్థితులేంటో చూడాలి.

రచయిత పరిస్థిత్తి మరియు మొదటి పాఠకుల పరిస్థితిని గ్రహించడం అంత సులభంకాదు. పత్రికలను చదవడం అనేది ఒక వైపున ఫోను సంభాషణను వినడం లాంటిది.[4] ఒక వైపున వినడం ద్వారా అవతలి వైపున ఏం జరుగుతుందో చెప్పడం కష్టం. అదేవిధంగా, ఒక పత్రికను చదవడం ద్వారా పాఠకుల పరిస్థితిని మనం గ్రహించవచ్చు. అయితే సంధర్భం గురించి నిర్దిష్టంగా చెప్పడం కుదరదు.

పత్రిక వ్రాయబడినప్పుడు చారిత్రక పరిస్థితులను మనం ఎలా గుర్తించగలం? ఎందుకు పత్రికనంతటిని మనం క్షుణ్ణంగా చదవాలి. పత్రిక వ్రాయబడుటకు దోహదపడిన సందర్భాన్ని గురించి మనం ఏ ముక్తాయింపునకు రాగలమో చూడాలి. ఇప్పుడు ఒక అభిప్రాయానికి వచ్చిన తరువాత, మన అభిప్రాయాలను ఇతర మూల గ్రంథాలతో సరిచూసుకోవాలి.

*రెండవదిగా, ఒక నిర్దిష్ట విషయమై రచయిత వ్యవహరించిన విధానాన్ని పరిశీలించాలి.* ఇందుకు Fee and Stuart చెప్పిన విధంగా "పేరాలను పరిశీలన" చేయాలి.[5] ఒక సమస్య విషయమై ఒకే వాక్య పదాన్ని చదివితే, రచయిత ఇస్తున్న పరిష్కారం బోధపడదు. అలాగాక, రచయిత ఇచ్చిన విషయ నిర్మాణాన్ని చూడాలి. తన ఉద్దేశాన్ని పూర్తి చేయుటకు అతడు ఒక విషయం తరువాత మరో విషయాన్ని ఎలా నిర్మించాడో చూడాలి. పత్రికలోని ప్రతి వచనాన్ని గ్రంథం యొక్క సందర్భంలో, వాదన విషయమై రచయిత్త లక్ష్యం విషయంతో వ్యాఖ్యానించాలి.

వీటన్నిటి విషయమై మనం కష్టపడినా, కొన్ని వాక్యభాగాలను వ్యాఖ్యానించడంలో కష్టంగా ఉంటుంది. "అటువంటి వాక్యభాగాలు"[6] విషయమై మనం ఏంచేయాలి? Fee and Stuart మూడు సూచనలు చేస్తున్నారు:

1. అనేక సందర్భాలలో ఒక వాక్య భాగం మనకు కష్టతరంగా ఉండడానికి కారణం, అది మన నిమిత్తం వ్రాయబడక పోవడమే! రచయిత, అతని మొదటి పాఠకులు ఒకే వ్యవస్థలోనున్నారు. కాబట్టి వాక్యభాగం వారికి అర్థమగుట్లు ప్రేరేపిత రచయిత దాన్ని వ్రాశాడు, వారి పరిస్థితి, వారికి తెలిసినది మనకు తెలియదు కాబట్టి అది వారికి అర్థమగునట్లు మనకు అర్థం కాదు.
2. అనిశ్చితమైన వాటిని విడిచిపెట్టుడి. ఒక వాక్యభాగంలో నిశ్చితము గురించి ఏది సాధ్యమో చూడండి గాని అదే నిశ్చితం అని ముగించవద్దు. [1 కొరింథీయులకు 15:29లోని మృతుల కొరకై బాప్తిస్మము విషయమై, "మృతుల నిమిత్తం ప్రజలు బాప్తిస్మం పొందారు" అని మనం చెప్పగలము

కానీ మృతుల నిమిత్తం బాప్తిస్మాన్ని వాక్యం బోధిస్తుందని చెప్పలేము."]

3. ఇంతకు ముందు చెప్పుకున్నట్లు, ఒక వాక్యభాగ విషయమై పూర్తి వివరము మనవద్ద లేకున్నా, అందులోని విషయం మాత్రం మన గ్రాహ్యంలోనే ఉంటుంది. ["మృతుల బాప్తిస్మం" గురించి మనకు వివరము పూర్తిగా తెలియకున్నా, పౌలు దీనిని ఎందుకు ఉదహరించాడో 1 కొరింథీయులకు 15 తెలుసు.][7]

## వ్యాఖ్యాన శాస్త్రం: వాక్య భాగం మనకు ఏ అర్థాన్ని ఇస్తుందో చూడడం

ఒక వాక్య భాగం ఆదిమ పాఠకులకు ఏ అర్థాన్నిచ్చిందో చూసిన తరువాత, ఆ వాక్య భాగం ప్రస్తుతం మనకు ఏ అర్థాన్నిస్తుందో చూడాలి. పత్రికలను ఇప్పటివరకు అన్వయించునప్పుడు ఏ సూచనలు వర్తిస్తాయి?

*మొదటిగా, వాక్య భాగంలో సరళ బోధనలను స్పష్టమగు అర్థమును చూడాలి.* పౌలు పత్రికను వ్రాసిన రోమా సంఘం లాంటి సంఘం ఇప్పుడు ఎక్కడా కనబడదు. రోమా క్రైస్తవులు ఎదుర్కొన్న హింసలు, శోధనలను ఇప్పటివారు ఎదుర్కొని ఉండరు. అయినను, "మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ... మీ మనస్సుమారి ... రూపాంతరము పొందుడి" (రోమీయులకు 12:2) అన్న వాక్యం – మనకు ప్రత్యక్షంగా అన్వయించబడుతుంది.

అదే సూత్రం, పత్రికలోని వేదాంత సత్యములను అధ్యయనం చేయునప్పుడు ఉపయోగించవచ్చు. "దేవుడు ప్రేమయైయున్నాడు" (1 యోహాను 4:8) అని యోహాను వ్రాస్తున్నప్పుడు అతడు సంఘంలోని నిర్దిష్ట సమస్యను గురించి వ్రాస్తున్నాడు. కాని "దేవుడు ప్రేమయైయున్నాడు"[8] అన్న సత్యం అన్ని సందర్భాలు, అన్ని కాలాలకు వర్తిస్తుంది. "అందరూ పాపం చేసియున్నారు" (రోమీయులకు 3:23) మరియు "పాపం యొక్క జీతం మరణం" (రోమీయులకు 6:23) అన్న వాక్యాలు ప్రత్యేక సందర్భంలో చెప్పబడినా అవి అన్ని స్థలాలు, కాలాలకు వర్తిస్తాయి. కష్టతర వాక్య భాగముల విషయంలో మనకు ఏది తెలుసో దాన్ని మన పరిస్థితులకు అన్వయించుకోవాలి.

*రెండవదిగా, బైబిల్లోని ప్రతి భాగం, బైబిలు యొక్క బోధ వెలుగులో వ్యాఖ్యానించబడాలి. లేఖనమంతయు దైవ ప్రేరేపితము కాబట్టి, బైబిల్లోని ఒక సత్యం మరోచోట వివాదాస్పదంగా ఉండదు.* ఉదాహరణకు, మనం విశ్వాసం ద్వారా రక్షించబడ్డాము (ఎఫెసీయులకు 2:8, 9) అని పౌలు చెప్పిన విషయం యాకోబు చెప్పినట్లు మనం విశ్వాసం ద్వారా మాత్రమే నీతిమంతులుగా తీర్చబడలేదు (యాకోబు 2:24) అన్న బోధతో వివాదాస్పదంగా లేదు. ఎటువంటి విభేదంలేని వాక్య భాగం అన్ని విధాలా అన్వయించబడుతుంది.

*మూడవదిగా, సాంస్కృతిక పర బోధలు కొన్ని ఉన్నను, మొదటి శతాబ్దపు సూచనలు ఇప్పటికీ వర్తిస్తాయి అని మనం గుర్తుంచుకోవాలి.* 1 కొరింథీయులకు 11 ప్రకారం, స్త్రీలు ప్రార్థించునప్పుడు లేదా ప్రవచించునప్పుడు తమ తలలను కప్పుకోవాలి. అయితే ఈనాడు అనేకమంది వ్యాఖ్యానకర్తలు, సంప్రదాయాలు ఆధునికమైనవి మొదటి శతాబ్దంలో కొరింథీ సంఘంలో స్త్రీలు వేసుకొనిన ముసుగు ఇప్పుడు పనికి రాదని, ఇప్పుడు ఆరాధనలో స్త్రీలు ముసుగు వేసుకోనక్కర్లేదని ఇప్పుడు వర్తించదని వాదిస్తుంటారు. అయితే దీని వెనుక ఒక సూత్రం ఉంది – "స్త్రీకి శిరస్సు పురుషుడు" (1 కొరింథీయులకు 11:3). ఇది అన్ని

సంప్రదాయాలకు, అన్ని కాలాలకు వర్తిస్తుంది.

*నాల్గవదిగా, పత్రికలలో ఇయ్యబడిన కొన్ని సూచనలు ఈనాటి క్రైస్తవులకు ప్రత్యక్షంగా వర్తిస్తాయి.* పత్రిక ఎవరినుద్దేశించి వ్రాయబడిందో వారి పరిస్థితులు మనకు భిన్నంగా ఉన్నను ఇవి మనకు ఇంకనూ వర్తిస్తాయి అన్నది సత్యం. Fee and Stuart యిలా వ్రాస్తున్నారు – "మొదటి శతాబ్దపు పాఠకులతో మన విషయాలను పోల్చినప్పుడు వారికి ఏ వాక్యం ఇయ్యబడిందో అదే మన విషయంలోను సత్యం."[9]

*ఐదవదిగా, వాక్య భాగాన్ని అర్థం చేసుకోవడం కష్టంగా నున్నప్పుడు మనం మూర్ఖంగా వాదనకు పోకూడదు.* మనం వాక్య విషయంలో మన భావాన్ని మూర్ఖంగా రుద్దకూడదు. అదే వాక్యంపై ఇతరుల అభిప్రాయాలను మనం స్వాగతించాలి.

## ఒక ఉదాహరణ: రోమీయులకు 14వ అధ్యాయం

పత్రికలలోని ఒక వాక్యభాగాన్ని ఎలా వ్యాఖ్యానించాలో ఇప్పుడు చూద్దాము. రోమీయులకు 14ను ఉదాహరణగా చూద్దాము.

రోమీయులకు 14:1–15:13లో రెండు గుంపులు కనబడుతున్నాయి. మాంసము తినుటయందు లక్షముంచని గుంపు, "బలహీన" గుంపు (ఇతర పదార్థములు కూడా తృణీకరించియుండవచ్చు) మరియు మాంసము తినుట మంచిది అను "బలవంతుల" గుంపు. బహుశ బలహీన గుంపువారు స్థానిక సంఘములోని యూదా క్రైస్తవులైయుండచ్చు. అలాగే బలవంతులు సంఘంలోని అన్య క్రైస్తవులు కావచ్చు.

ఈ గుంపులు "బలహీనులు" మరియు "బలవంతులు" అని ఎందుకు పిలువ బడ్డారు? బహుశ "బలవంతుల" గుంపులోనివారు సువార్తను బాగా అర్థం చేసుకొని అందులోని స్వాతంత్ర్యమును గ్రహించియుంటారు. "బలహీన" గుంపువారు సువార్తను సరిగా గ్రహించియుండక పోవచ్చు. దాని ఫలితంగా "బలవంతులు" బలహీనులను తృణీకరించియుండవచ్చు. బలహీనులు వారిని విమర్శించి (ఖండించి) యుండవచ్చు.

ఈ విషయంలో బలవంతుల వాదన సరైనదని పౌలు స్పష్టం చేస్తున్నాడు, బలహీనులు తప్పుగా అభిప్రాయపడ్డారు. అయినా, బలవంతులు తమ తోటిసహోదరులైన బలహీనులను తక్కువగా మాట్లాడకూడదని, వారి అభిప్రాయం సరైనదే అయినా, తమ సోదరుల ఆత్మలు నాశనం గాకుండునట్లు జాగ్రత్తపడాలని వారిని కోరాడు. (బలవంతులైన వారి పనుల వలన బలహీనులు మనస్థాపం చెందుటయే గాకుండా తన ఆత్మలు నాశనం అయ్యే అవకాశం ఉందన్నది ఇందులో వాదన.) అంతేగాకుండా, ఇరు వర్గాలు ఒకరినొకరు ఆదరించుకోవాలని కోరుతున్నాడు, "తినువాడు తిననివాని తృణీకరింపకూడదు, తిననివాడు తినువానికి తీర్పు తీర్చకూడదు; ఏలయనగా దేవుడతనినిని చేర్చుకొనెను" అని రోమీయులకు 14:3లో చెప్పుచున్నాడు. క్రైస్తవ్యంలో భోజనం, పానీయం ప్రాముఖ్యం కాదు గాని క్షేమాభివృద్ధే అని బోధిస్తున్నాడు (రోమీయులకు 14:17–19). సమాధానం నిమిత్తం క్రైస్తవులు పాటుపడాలని అతడు బోధిస్తున్నాడు.

చివరిగా, మాంసాహారం తినడం "బలహీనులకు" తప్పుగా అనిపిస్తే (అది తప్పు కాకపోయినా), అది తప్పుగానే ఉంది. దాని చేయకూడదు – వారి మనస్సాక్షికి వ్యతిరేకంగా చేయడం పాపం.

*మరోమాటలో చెప్పాలంటే, పౌలు (1) ఒకరినొకరు గౌరవించుకోవడం గురించి (2) వ్యక్తిగత సహనం గురించి (3) ఒకరినొకరి క్షేమాభివృద్ధి గురించి (4) అంతరంగ అభివృద్ధి గురించి చెప్తున్నాడు.* ఈ సూచనలు మొదటి శతాబ్దంలోని రోమా సంఘంలో "మాంసాహారం తినడం" అనుభవమును పరిష్కరిస్తున్నాయి.

ఈ వాక్యభాగాన్ని ఈనాటి క్రైస్తవులకు ఎలా అన్వయిస్తాము? దీని సమాంతర సమస్యలు ఈనాడు సంఘంలో ఉన్నాయా? ఒకరు ఒకటి మంచిదంటే, మరొకరు మరోటి మంచిదనే రెండు గుంపులు, ఒక సంఘంలో ఉంటున్నాయా? ఉంటే ఏం చేయాలి? అవి మాంసాహారాన్ని తినడం గురించి అయితే, సంఘం పౌలు సూచనను పాటించాలి. (1) *ఒకరినొకరు గౌరవించుకోవాలి:* ప్రతి ఒక్కరూ మరో గుంపువారిని అంగీకరించాలి. (2) *వ్యక్తిగత సహనం:* బలహీనులైనవారి ఆత్మలు నాశనం గాకుండనట్లు "బలవంతులైనవారు" తమ వాదనను విడిచిపెట్టేందుకు సిద్ధపడాలి. (3) *ఒకరినొకరు క్షేమాభివృద్ధి:* సంఘంలోని ప్రతి ఒక్కరూ సంఘ ఐక్యతను కాపాడాలి. అందరూ సంఘ క్షేమాక్షిభివృద్ధి, ఒకరినొకరి క్షేమం కోసం పాటుపడాలి. (4) అంతరంగ సమ్మతి: ఒక విషయం సరైనదే, అది తప్పని నమ్మువారు, అవతలి వారిని క్షమించి వాదనలోనుండి తప్పుకోవాలి. ఈ సూచనలను సంఘం పాటిస్తే సంఘంలోని అనేక సమస్యలు తీరుతాయి.

అదేవిధంగా, పత్రికలలోని ఇతర వాక్యభాగాలను సరైన రీతిలో నిర్వచించి అన్వయించినట్లయితే, సంఘాలు దేవుడు ఆశించినవిధంగా ఆశీర్వదించబడతాయి.

---

సూచనలు

[1]D. Edmond Hiebert, *An Introduction to the Pauline Epistles* (Chicago: Moody Press, 1954), 11-12. [2]ఈ జాబితా దీనినుండి తీసుకోబడింది Allen Black, *An Outline of New Testament Introduction* (Memphis, Tenn.: Harding University Graduate School of Religion, 1994), 6-7. [3]గ్రంథ రచయిత, కాలం, స్థలం, ఉద్దేశమును గురించిన విషయాలు అనేకమంది పండితులతో అంగీరించబడినవి. ప్రతి గ్రంథం అనుగ్రహించు సమాచారాన్ని వ్యాఖ్యానాలు ఇతర బైబిలు రెఫెరన్సు గ్రంథాలు ఇస్తున్నాయి. వాక్యం ఏం చెప్తుందో దాన్ని మనం నమ్మాలి, హెబ్రీ రచయిత గురించి మనం ఏ సిద్ధాంతాన్ని నమ్మడం లేదు గాని, పౌలు ఈ పత్రికలను వ్రాశాడని చెప్పుదామా! [4]ఈ పోలికను (Gordon D. Fee and Douglas Stuart, *How to Read the Bible for All Its Worth* [Grand Rapids, Mich.: Zondervan 2003], 58.) Fee and Stuart అందించారు. [5]Ibid., 64. [6]ఈ శీర్షిక క్రింద Fee and Stuart యిచ్చిన "సమస్య వాక్యభాగాలు" 1 కొరింథీయులకు 11:10; 1 కొరింథీయులకు 15:29; 1 పేతురు 3:19; 2 థెస్సలొనీకయులకు 2:3. (Ibid., 69.) [7]బ్రాకెట్లోనున్న Fee and Stuart మాటలు సందేశ సారాంశం అని నేరుగా చెప్పబడినవి కావు. ఈ విషయాలపై నాల్గవ విషయాన్ని కూడ ఇచ్చారు: "ఈ విషయంపై ఒకరు మంచి వ్యాఖ్యానాన్ని చూడాలి" (Ibid., 69-70). [8]"దేవుడు ప్రేమయైయున్నాడు" అన్న సత్యం దేవుని గురించిన వాక్యం చెప్తున్న ఇతర విషయాల వెలుగులో అర్థం చేసుకోవాలి. [9]Fee and Stuart, 75. (Emphasis removed.)